క్లుప్తంగా

ఇసుక అక్రమ రవాణాపై అధికారుల దాడి

అల్లవరం: ఓడలరేవు సముద్ర తీరంలో బొండు ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ఒక లారీతో పాటుగా ఐదు ట్రాక్టర్లను మైన్స్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. మైనింగ్ ఏడీ అశోక్ కుమార్ మంగళవారం తెలిపిన వివరాల ప్రకారం.. ఓడలరేవు తీరంలో అక్రమంగా అక్రమ ఇసుక రవాణా జరుగుతోందని సమాచారం రావడంతో సిబ్బందితో కలిసి సోమవారం అర్ధ రాత్రి రాత్రి 12 గంటల సమయంలో దాడి చేశారు. ప్రధాన రహదారిపై వెళుతున్న టాక్టర్లు, లారీనీ స్వాధీనం చేసుకుని అల్లవరం పోలీస్‌స్టేషన్‌కు అప్పగించారు. ఇటీవల ఓడలరేవు, కొమరగిరిపట్నం సముద్ర తీర ప్రాంతాల్లో రాత్రి వేళల్లో బొండు ఇసుక అక్రమ రవాణా జరుగుతోంది. అధికారులు నాలుగు రోజుల క్రితమే రెండు లారీలు, ఒక పొక్లెయిన్ సీజ్ చేసి రూ.2.5 లక్షల జరిమానా విధించారు.

కారు ఢీకొని లారీ క్లీనర్ మృతి

దేవరపల్లి: రోడ్డుపై నడిచి వెళుతున్న లారీ క్లీనర్‌ను కారు ఢీ కొంది. ఈ ప్రమాదంలో గుంటూరు జిల్లా పెదకాకాని మండలం కొప్పరావూరుకు చెందిన లారీ క్లీనర్ షేక్ షబ్బీర్(36) అక్కడక్కడే మృతి చెందాడు. పోలీసుల కథనం ప్రకారం.. నల్లజర్ల మండలం అనంతపల్లి శివారున గల టోల్‌ప్లాజా వద్ద లారీని ఆపి సోమవారం అర్ధరాత్రి సమయంలో బహిర్భూమికి షబ్బీర నడిచి వెళుతున్నాడు. రోడ్డు దాటుతున్న అతడిని విజయవాడ నుంచి విశాఖపట్నం వైపు వెళుతున్న కారు ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన షబ్బీర్ అక్కడకక్కడే మృతి చెందినట్టు ఎస్సై ఆంజనేయబాబు తెలిపారు. మృతుడికి భార్య గౌషియా, ఇద్దరు కుమారులు ఉన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం గోపాలపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

వ్యాన్ డ్రైవర్ మృతి

రాజమహేంద్రవరం రూరల్: సడన్ బ్రేక్ వేసి ఆగిన లారీని వెనుక నుంచి ఢీకొన్న ఘటనలో వ్యాన్ డ్రైవర్ మృతి చెందాడు. కాతేరు వద్ద గామన్ బ్రిడ్జిపై సోమవారం అర్ధరాత్రి 1.20 గంటల సమయంలో ఈ ప్రమాదం జరిగింది. వివరాల్లోకి వెళితే.. విశాఖపట్నం నుంచి ఓ లారీ బాడీ పనుల కోసం విజయవాడ వెళుతోంది. కాతేరు గామన్ బ్రిడ్జి వద్దకు వచ్చే సరికి డ్రైవర్ సడన్ బ్రేక్ వేశాడు. దీంతో వెనుకనే విశాఖపట్నం నుంచి చాక్లెట్ లోడుతో విజయవాడ వెళుతున్న వ్యాన్ ఆ లారీని ఢీకొంది. ఈ ప్రమాదంలో విశాఖ జిల్లా పెందుర్తి మండలం దువ్వపాలెం గ్రామానికి చెందిన వ్యాన్ డ్రైవర్ అక్కిరెడ్డి రవి (24) అక్కడికక్కడే మృతి చెందాడు. త్రీటౌన్ ఎస్సై వి.అప్పలరాజు సంఘటన స్థలాన్ని పరిశీలించి మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

● పైలేట్ ప్రాజెక్ట్

కష్టాలు ఆన్.. తరగని లైన్

- అన్నవరంలో కొనసాగుతున్న క్యాష్ ట్రబుల్స్
- క్యూలో భక్తుల ఇబ్బందులు
- టిక్కెట్లు తీసుకోవడానికి ఎక్కువ సమయం

డిజిటల్ పేమెంట్ ద్వారా సేవా టిక్కెట్లు వచ్చే కియోస్క్ మెషీన్ల వద్ద భక్తుల రద్దీ

ఆన్‌లైన్ టిక్కెట్ల విక్రయాలను పరిశీలిస్తున్న ఈఓ చక్రధర్‌రావు

అన్నవరం: ప్రముఖ పుణ్యక్షేత్రమైన అన్నవరంలోని వీర వేంకట సత్యనారాయణస్వామి దేవస్థానంలో భక్తులకు క్యాష్ ట్రబుల్స్ రోజు రోజుకు పెరుగుతున్నాయి. వ్రతాలు, ప్రసాదం, కల్యాణం, దర్శనం తదితర సేవా టిక్కెట్లను నగదు రూపంలో కాకుండా ఫోన్‌పే, గూగుల్‌పే వంటి డిజిటల్ పేమెంట్లు, క్రెడిట్, డెబిట్ కార్డు చెల్లింపుల ద్వారా మాత్రమే అందిస్తున్న విషయం తెలిసిందే. ఈ సేవలకు పైలట్ ప్రాజెక్ట్‌గా ఎంపికైన అన్నవరం.. ఇప్పుడు పైలేట్ ప్రాజెక్టుగా మారిందని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

కౌంటర్ల ముందు రద్దీ

భక్తులకు గతంలో నగదుకు టిక్కెట్లను విక్రయించే కౌంటర్లలో ప్రస్తుతం డిజిటల్ పేమెంట్లు, క్రెడిట్ కార్డు, డెబిట్ కార్డు చెల్లింపుల ద్వారా మాత్రమే టిక్కెట్లు విక్రయిస్తున్నారు. దీంతో ఒక్కో లావాదేవీకి సుమారు రెండు నుంచి ఐదు నిమిషాలు సమయం పడుతుండడంతో భక్తులు విసిగిపోతున్నారు. అదే సమయంలో ఆన్‌లైన్ టిక్కెట్ల విక్రయం కోసం ఏర్పాటు చేసిన కియోస్క్ మెషీన్ల వద్ద భక్తుల రద్దీ పెరుగుతోంది. దేవస్థానం ఒక్కో మెషీన్ వద్ద ఒక ఉద్యోగి, స్వచ్ఛంద సేవకుడు, సెక్యూరిటీ గార్డులను నియమించి భక్తులకు ఆన్‌లైన్ ద్వారా టిక్కెట్లు విక్రయంలో సహాయ పడుతోంది. కానీ సమయం ఎక్కువ అవుతుండడంతో భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కియోస్క్ మెషీన్లలో ఒక టిక్కెట్ రావడానికి సుమారు 20 సెకన్లు పడుతోంది. అది కూడా సిగ్నల్స్ బాగుంటే మాత్రమే. లేకపోతే సిగ్నల్స్ వచ్చేవరకు వేచి ఉండాల్సిన పరిస్థితి నెలకొంది.

ఎవరి టిక్కెట్ వారికే..

గతంలో ఐదు కుటుంబాలు వ్రతం చేసుకోవడానికి వస్తే నగదు మొత్తం తీసుకుని ఒకే టిక్కెట్ ఇచ్చేవారు. ఉమ్మడి కుటుంబాలకు చెందిన వారికి ఇది ఎంతో వెసులుబాటుగా ఉండేది. కానీ ఇప్పుడు ఒక్క కుటుంబానికి ఒక్క టిక్కెట్ మాత్రమే జనరేట్ అవుతోంది. వృద్ధులు, వికలాంగుల నుంచి నగదు తీసుకుని దేవస్థానం సిబ్బంది తమ ఫోన్‌పే నుంచి టిక్కెట్లు కొనుగోలు చేసి ఇస్తున్నారు. అందరికీ ఇలా ఇవ్వలేమని వారు చెబుతున్నారు. కాగా..ఈ నెలాఖరుకల్లా దేవస్థానంలో ప్రముఖ సెల్ కంపెనీ టవర్లు ఏర్పాటు చేయాలని దేవస్థానం చైర్మన్ ఐవీ రోహిత్ సోమవారం ఎలక్ట్రికల్ డీఈ వీ సత్యనారాయణకు ఆదేశాలిచ్చారు.

తీవ్ర ఇబ్బందులు

ఆన్‌లైన్‌లో చెల్లింపులకు భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మండుతున్న ఎండతో పాటు ఆన్‌లైన్ చెల్లింపులు మరింత మంట పుట్టిస్తున్నాయి. డిజిటల్ పేమెంట్ల కారణంగా సేవా టిక్కెట్లు తీసుకోవడానికి సమయం ఎక్కువపడుతోంది. అలాగే మొబైల్ సిగ్నల్స్ సమస్య కూడా ఉంది. దీనిపై గత గురువారం సాక్షి పత్రికలో క్యాష్ ట్రబుల్స్ శీర్షికన వార్త ప్రచురితమైన విషయం తెలిసిందే. దీనిపై స్పందించిన దేవస్థానం ఈఓ నల్లం చక్రధర్ రావు చర్యలు తీసుకున్నా సమస్య తీవ్రత మాత్రం అలాగే కొనసాగుతోంది.

వ్రతం టిక్కెట్‌కు గంట ప్రయత్నించా

విజయవాడ నుంచి సోమవారం ఉదయం అన్నవరం వచ్చాం. కియోస్క్ మెషీన్‌లో గంట సేపు ప్రయత్నిస్తే తప్ప వ్రతం టిక్కెట్ రాలేదు. సిగ్నల్స్ లేకపోవడమే దీనికి కారణం. నగదు లావాదేవీలను నిలిపివేసి, ఆన్‌లైన్ చేయడం ఇబ్బందిగా ఉంది. డిజిటల్ పేమెంట్, నగదు చెల్లింపుల ఆప్షన్లు ఉండాలి.

– వెంకట శివ, భక్తుడు

నాలుగు రోజుల్లో పరిష్కారం

అన్ని సమస్యలు నాలుగు రోజుల్లో పరిష్కార మయ్యేలా చర్యలు తీసుకుంటున్నాం. డిజిటల్ పేమెంట్ కారణంగా భక్తులు ఇబ్బంది పడుతున్నారని తెలిసి 12 మంది సిబ్బందిని, సెక్యూరిటీ గార్డులు, స్వచ్ఛంద సేవకులను కియోస్క్ మెషీన్ల వద్ద భక్తులకు సహాయపడేందుకు నియమించాం. సెల్ టవర్ల ఏర్పాటుపై ఐడియా, ఎయిర్‌టెల్ సంస్థలకు లేఖలు రాశాం. జియో టవర్ సేవలను పునరుద్ధరించాలని కోరాం. – నల్లం సూర్యచక్రధర్‌రావు, ఈఓ, అన్నవరం దేవస్థానం

సీతాదేవికి స్వర్ణ కిరీటం సమర్పణ

స్వర్ణ కిరీటాన్ని శిరసున పెట్టుకుని వెళుతున్న దాత, కుటుంబ సభ్యులు

ద్వారకాతిరుమల: ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకా తిరుమలలోని చిన వెంకన్న ఆలయంలో కొలువైన సీతాదేవికి అమలాపురానికి చెందిన తాతపూడి వెంకట సాంబమూర్తి మంగళవారం రూ.25 లక్షల విలువైన స్వర్ణ కిరీటం సమర్పించారు. ముందుగా ఆయన కుటుంబ సభ్యులతో నిత్య కల్యాణ మండపానికి చేరుకున్నారు. అనంతరం కిరీటాన్ని శిరసుపై పెట్టుకుని శ్రీవారు, అమ్మవార్ల వాహనంతో పాటు ఆలయంలోకి వెళ్లారు. అక్కడ ఆలయ ప్రధానార్చకులు పీవీఎస్ఎస్ఆర్ జగన్నాథాచార్యులుకు కిరీటాన్ని అందజేయగా, ఆయన సీతమ్మవారి ఉత్సవ మూర్తికి అలంకరించారు.

జాతీయ రహదారిపై వ్యాన్ దగ్ధం

కాలిపోతున్న వ్యాన్

చింతూరు: జాతీయ రహదారిపై చింతూరు మండలం బొడ్డుగూడెం వద్ద మంగళవారం తెల్లవారు జామున వ్యాన్ దగ్ధమైంది. ఒడిశా నుంచి కర్ణాటకకు రసాయన పొడితో వెళుతున్న ఈ వాహనం ఇంజిన్‌లో మంటలు చెలరేగినట్టు చింతూరు సీఐ గోపాలకృష్ణ తెలిపారు. మంటలు చెలరేగిన వెంటనే ఛత్తీస్‌గఢ్‌కు చెందిన డ్రైవర్ డోంగరరావు, క్లీనర్ సుదిమా ఠాకూర్ వాహనం నుంచి దూకి ప్రాణాలు దక్కించుకున్నారన్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

22న జిల్లా స్థాయి శాప్ లీగ్ పోటీలు

ప్రకాశం నగర్ (రాజమహేంద్రవరం): రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ ఆదేశాల ప్రకారం ఈ నెల 22న రాజమహేంద్రవరంలో జిల్లా స్థాయి వెయిట్ లిఫ్టింగ్, అథ్లెటిక్స్ క్రీడా అంశాల్లో శాప్ లీగ్ పోటీలు నిర్వహించనున్నారు. జిల్లా క్రీడా అభివృద్ధి అధికారి డీఎంఎం శేషగిరి మంగళవారం ప్రకటనలో ఈ విషయం తెలిపారు. దానవాయిపేటలోని ప్యాట్ టూ ఫీట్ వై.భాస్కరరావు ఫిట్‌నెస్ సెంటర్‌లో అండర్ 17, అండర్ 20 బాలురు, బాలికల విభాగంలో వెయిట్ లిఫ్టింగ్ పోటీలు నిర్వహిస్తామన్నారు. అలాగే ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల మైదానంలో అండర్ 16, అండర్ 20 విభాగంలో అథ్లెటిక్స్ పోటీలు జరుగుతాయన్నారు. ఆసక్తి కల క్రీడాకారులు తమ ఆధార్ కార్డు ద్వారా శాప్ వెబ్‌సైట్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. రిజిస్ట్రేషన్ చేసుకున్న అభ్యర్థులకు మాత్రమే పోటీలకు అర్హులని స్పష్టం చేశారు. మరిన్ని వివరాలకు యోగా కోచ్ నాగేంద్రన్‌ను 90329 34038 నంబర్‌లో సంప్రదించాలని కోరారు.

కొవ్వూరి బసివిరెడ్డి సేవలు చిరస్మరణీయం

- ఓసీ సంక్షేమ సంఘ జాతీయ అధ్యక్షుడు కరుణాకర్‌రెడ్డి
- జి.మామిడాడలో విగ్రహానికి నివాళి

పెదపూడి: అపర అన్నదాత పేరొందిన కొవ్వూరి బసివిరెడ్డి అందించిన సేవలు చిరస్మరణీయమని ఓసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు కరుణాకర్‌రెడ్డి అన్నారు. జి.మామిడాడలో ఈ నెల 11న ఏర్పాటు చేసిన బసివిరెడ్డి విగ్రహాన్ని ఆయన, పలువురు మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా పూలమాలలు వేసి నివాళులర్పించారు. కరుణాకర్‌రెడ్డి ముందుగా సూర్యదేవాలయంలో స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం వేదపండితుల ఆశీర్వచనాలు తీసుకున్నారు. వారికి వైఎస్సార్ సీపీ స్థానిక నాయకులు ఘనంగా స్వాగతం పలికారు.

అభినందనీయం

కరుణాకర్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామానికి చెందిన యువ నేత చింతా దొరబాబు సొంత నిధులతో బసివిరెడ్డి విగ్రహం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. బసివిరెడ్డి దానగుణం, అన్నదానాలు, సేవా కార్యక్రమాలను పాఠ్యాంశాల్లో చేర్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. విగ్రహం ఏర్పాటులో రాజకీయాలు, వివాదాలకు తావు ఇవ్వొద్దన్నారు. గ్రామంలో సూర్యదేవాలయం నిర్మించి గ్రామంతో పాటు పరిసర గ్రామాలకు ఆయన ఆధ్యాత్మిక శోభ తీసుకోచ్చారన్నారు. రైసు మిల్లులు, అనేక పరిశ్రమలు నెలకొల్పారన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ యువ నేత చింత దొరబాబు, మాజీ ఓఎస్‌డీ పడాల సత్యనారాయణ రెడ్డి (బాబ్జీ), పీఏసీఎస్ మాజీ చైర్మన్ సబ్బెళ్ల అమ్మిరెడ్డి, పార్టీ గ్రామ కన్వీనర్ మేడపాటి తాతారెడ్డి, అమ్మిరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ద్వారంపూడి వెంకటరెడ్డి, కర్రి రామసుబ్బారెడ్డి, కర్రి సత్యనారాయణ రెడ్డి (బుజ్జి), చింతా అభినవరెడ్డి, కొవ్వూరి వెంకటరెడ్డి, నల్లమిల్లి అనుదీప్, మేడపాటి సుధాకర్‌రెడ్డి, నల్లమిల్లి వేణురెడ్డి, రమేష్‌రెడ్డి పాల్గొన్నారు.

బసివిరెడ్డి విగ్రహానికి పూలమాల వేస్తున్న కరుణాకర్‌రెడ్డి తదితరులు

ఉత్సాహంగా పవర్ లిఫ్టింగ్ పోటీలు

విజేతలకు బహుమతులు అందజేస్తున్న అశోక్, నిర్వాహకులు

అమలాపురం రూరల్: అమలాపురంలోని సత్యనారాయణ గార్డెన్స్‌లో 15వ జాతీయ స్థాయి సబ్ జూనియర్, జూనియర్ మెన్ అండ్ ఉమెన్ క్లాసిక్ పవర్ లిఫ్టింగ్ చాంపియన్‌షిప్ పోటీలు ఉత్సాహంగా కొనసాగుతున్నాయి. ఆంధ్రప్రదేశ్ పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్, కోనసీమ హెల్త్ అండ్ ఫిట్‌నెస్ క్లబ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వీటిని నిర్వహిస్తున్నారు. ఈ పోటీలకు దేశంలోని 29 రాష్ట్రాల నుంచి వందల మంది పవర్ లిఫ్టింగ్ క్రీడాకారులు హాజరయ్యారు.

ఐదో రోజు మంగళవారం 93 కేజీల మెన్, 105 కేజీల మెన్ జూనియర్, సబ్ జూనియర్, 69 కేజీల, 76 కేజీల ఉమెన్ జూనియర్, సబ్ జూనియర్ విభాగాల్లో పోటీలు జరిగాయి. విజేతలకు రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ చెల్లి అశోక్ బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో అంబాజీపేట ఏఎంసీ చైర్మన్ చిట్టూరి శ్రీనివాసరావు, నాయకులు మద్దాల రాజా, చిల్లా పురుషోత్తం, తాడి నరసింహారావు, మొల్లేటి శ్రీను, బడుగు జోగేష్, దొమ్మేటి వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు.

అష్ట కష్టాలే.. ఆమె చుట్టాలైనా

- బతుకుబండిని లాక్కొస్తున్న వెంకటలక్ష్మి
- ఆటో నడుపుతూ కుటుంబ పోషణ
- కష్టాలను దాటుకుంటూ పయనం
- వేధిస్తున్న ఆర్థిక ఇబ్బందులు

తన ఆటో వద్ద వెంకటలక్ష్మి

వెంకటలక్ష్మి తమ్ముడి పిల్లలు

పిఠాపురం: సమాజంలో చాలామంది చిన్న కష్టానికే తల్లడిల్లిపోతారు. దాన్ని అధిగమించలేక బెంబేలెత్తిపోతారు. కానీ కొందరు మాత్రం ధైర్యంగా కష్టాలకు ఎదురు నిలిచి ముందుకు సాగుతారు. మిలిగిన వారికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తారు. పిఠాపురంలోని ఇందిరా నగర్‌కు చెందిన చాట్ల వెంకటలక్ష్మి ఆ కోవలోకే వస్తారు. ధైర్యంగా ఆటో నడుపుతూ తన పిల్లలతో పాటు తమ్ముడి పిల్లలకు కూడా తల్లిగా మారారు. వివరాల్లోకి వెళితే.. వెంకటలక్ష్మి జీవితం భర్త, ఇద్దరు పిల్లల (పాప, బాబు)తో ఉన్నంతలో సంతోషంగా గడిచిపోయేది. కానీ భర్త ఉన్నట్టుండి భార్యాపిల్లలను వదిలేసి కనిపించకుండా వెళ్లిపోయారు. దీంతో జీవితం శూన్యంగా మారింది. ఆమె పెద్దగా చదువుకోలేదు. ఉద్యోగం వచ్చే అవకాశమూ లేదు. కూలి పని చేసుకుని పిల్లలను పెంచుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ కష్టకాలంలోనూ ఆమె ధైర్యాన్ని కూడగట్టుకుంది. కష్టబడి తన పిల్లలను పెంచుకోవాలని నిర్ణయించుకుంది. ఆటో నడిపి కుటుంబాన్ని పోషించాలనుకుని, ఆ దిశగా ప్రయత్నం ప్రారంభించింది. తక్కువ సమయంలో మెళకువలు నేర్చుకుని చక్కగా డ్రైవింగ్ చేయడం మొదలుపెట్టింది. పాప, బాబులను పెంచుకుంటూ ముందుకు సాగిపోయింది. ఈ సమయంలోనే మరోసారి విధి ఆమెతో ఆడుకుంది. ఆమె తమ్ముడు దంగేటి సత్యనారాయణ, మరదలు లక్ష్మి మృతి చెందడంతో వారి ఇద్దరు పిల్లల భారం కూడా పడింది. అయినా కుంగిపోకుండా, ఆటో నడుపుతూ నలుగురు పిల్లలనూ పోషించుకుంటూ బతుకు బండిని లాక్కొస్తోంది. తమ్ముడి కుమార్తెల్లో మహశ్రీ ఇంటర్ రెండో సంవత్సరం చదువుతోంది. మానసిక దివ్యాంగురాలైన చిన్న కుమార్తె శ్రీవల్లి స్థానిక భవిత స్కూల్లో చదువుతోంది. అయితే తిండి, ఇతర ఖర్చులను ఆటో ద్వారా వస్తున్న ఆదాయంతో నెట్టుకొస్తున్నా, పిల్లల చదువులకు మాత్రం ఆర్థికంగా వెంకటలక్ష్మి ఇబ్బంది పడుతోంది. సొంతిల్లు కూడా లేని తనను ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతోంది.

డంక్ అండ్ డ్రైవ్ కేసులో నిందితులకు రూ.లక్ష జరిమానా

అమలాపురం టౌన్: మద్యం తాగి వాహనాలు నడిపిన పది మందికి అమలాపురం స్పెషల్ జ్యూడిషియల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు మంగళవారం భారీ జరిమానా విధించింది. ఒక్కొక్కరికి రూ.10 వేల చొప్పున రూ.లక్ష కట్టాలని మేజిస్ట్రేట్ చామకూరి నాగేశ్వరరావు తీర్పు చెప్పారు. పట్టణంలోని పలు కూడళ్లలో నిర్వహించిన వాహనాల తనిఖీల్లో మద్యం తాగి డ్రైవ్ చేస్తూ వీరు పట్టుబడ్డారని సీఐ పి.వీరబాబు తెలిపారు. వారిపై కేసులు నమోదు చేసి కోర్టులో హాజరుపర్చామన్నారు.

ADIKAVI NANNAYA UNIVERSITY
RAJAHMUNDRY
e-Tender Notice

Advt. No. AKNU/Exam/2026/01 Dt : 16-05-2026

Online tenders are invited for the supply of Examination stationary of Adikavi Nannaya University, Rajamahendravaram from the firms upto 01-00 pm on or before 01-06-2026 through e-Procurement. Details are provided in the website https://tender.apeprocurement.gov.in - *Registrar*

భార్యపై అనుమానంతో కుమార్తె హత్య

కోరుకొండలో వివరాలు వెల్లడిస్తున్న సీఐ మూర్తి, చిత్రంలో ఎస్సై రమేష్

- నిందితుడి అరెస్టు
- వివరాలు వెల్లడించిన సీఐ మూర్తి

కోరుకొండ: భార్యపై అనుమానంతో నాలుగేళ్ల కుమార్తెను బావిలో పడేసి హత్య చేసిన తండ్రిని పోలీసులు అరెస్టు చేశారు. ఈ వివరాలను సీఐ ఎస్‌వీవీఎస్ మూర్తి మంగళవారం కోరుకొండ పోలీస్ స్టేషన్‌లో విలేకరులకు తెలిపారు. ఆ ప్రకారం.. గాదరాడలో ఎస్సీ సామాజికవర్గానికి చెందిన రామవరపు రాజు, ఓ యువతి ప్రేమించుకుని ఏడేళ్ల క్రితం పెళ్లి చేసుకున్నారు. వీరికి ఐదేళ్లు, నాలుగేళ్ల వయసున్న ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. అయితే రాజుకు భార్యపై అనుమానంతో వివాదాలు ఏర్పడ్డాయి. అతడు మద్యానికి బానిసై, పనికి వెళ్లకుండా కుటుంబ పోషణను వదిలేశాడు. పైగా భార్యను తరచూ చిత్రహింసలు పెట్టేవాడు. దీంతో ఆమె రాజానగరం మండలం పాలచర్లలోని బంధువుల ఇంటికి వెళ్లింది. అయితే పెద్దల సూచన మేరకు తన ఇద్దరు పిల్లలను భర్త వద్దకు పంపింది. అయితే ఆ పిల్లలు తనకు పుట్టలేదన్న ఉద్దేశంతో రాజు వారిని తీవ్రంగా కొట్టేవాడు. ఈ నెల 14వ తేదీ రాత్రి చిన్న కూతురిని సమీపంలోని బావిలోకి విసిరేశాడు. దీంతో ఊపిరి ఆడక ఆ చిన్నారి మృతి చెందింది. పెద్ద కుమార్తె తన తండ్రికి దొరక్కుండా దూరంగా పారిపోయింది. కాగా.. ఈ ఘటనలో తండ్రి రాజును అరెస్టు చేశామని, అతడిపై హత్య కేసుతో పాటు, బాలికల సంరక్షణ చట్టం కింద కేసులు నమోదు చేశామని సీఐ తెలిపారు. సమావేశంలో కోరుకొండ ఎస్సై రమేష్ పాల్గొన్నారు.

బ్యాంక్ ఆఫ్ బరోడా Bank of Baroda

ROSARB RAJAHMUNDRY
5వ అంతస్తు, 36-7-14, కొండలి స్క్వేర్, జెన్నీపేట, రాజమండ్రి-533102.
ఫోన్: 0883-2490509. Email : sarrjy@bankofbaroda.com

స్థిరాస్తుల విక్రయం కొరకు అమ్మకం నోటీసు అనుబంధం-IV-ఎ (రూల్ 6(2) & 8(6) చూడవలెను)

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 6 (2) & 8(6)లోని నిబంధనలతో చదువుతూ సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకము కొరకు ఈ-వేలం అమ్మకం ప్రకటన)

ఇందుమూలముగా సాధారణ ప్రజానీకానికి మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీత(లు), తనఖాదారు(లు) మరియు హామీదారు(లు) కు తెలియజేయునది ఏమనగా ఈ దిగువ వివరించబడిన స్థిరాస్తి సెక్యూర్డ్ క్రెడిటార్ గారికి తనఖా / ఛార్జ్ చేయబడి బ్యాంక్ ఆఫ్ బరోడా యొక్క అధీకృత అధికారిచే (సెక్యూర్డ్ క్రెడిటార్) స్వాధీనము చేసుకొనబడి ఈ దిగువ చెప్పబడిన ఖాతా(లు) యొక్క మొత్తములు తిరిగి వసూలు చేసికొనుటకు సదరు స్థిరాస్తులను "ఎక్కడ ఏది ఉన్నదో", "అది ఎలా ఉన్నదో అలా", "అక్కడ ఏది ఉంటే అది" ప్రాతిపదికన అమ్మకం జరుపబడును. ఋణగ్రహీత(లు)/ తనఖాదారు(లు)/హామీదారు(లు)/ సెక్యూర్డ్ అస్సెట్స్/లు/బకాయిలు/రిజర్వ్ ధర /ఈ-వేలం తేదీ & సమయం, ధరావత్తు మరియు బిడ్ పెంపుదల మొత్తం వివరాలు ఈ దిగువ పేర్కొనబడినవి.

ఋణగ్రహీతలు / తనఖాదారులు / హామీదారుల పేర్లు మరియు చిరునామా	స్థిరాస్తుల వివరములు	బకాయి మొత్తం	రిజర్వు ధర, ధరావత్తు & బిడ్ పెంపుదల	స్వాధీనం యొక్క స్వభావము లాంఛనాత్మకంగా / భౌతికం
మెస్సర్స్ వైభవ్ మెటల్స్ ఫుడ్స్, ప్రాతినిధ్యం వహిస్తున్న భాగస్వాములు శ్రీ ముప్పిడి పాల్ రాజు మరియు శ్రీమతి ముప్పిడి సుజాత, డి.నెం. 72-14-8/9, ఫ్లాట్ నెం. 304, పద్మశ్రీ హైట్స్, బాబా నగర్, 6వ లైన్, గెయిల్ ఆఫీస్ దగ్గర, ఏపీఎస్ రోడ్డు, రాజమహేంద్రవరం, తూర్పు గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్-533103. **హామీదారు: శ్రీ కొనకళ్ల వెంకట సత్యనారాయణ,** తండ్రి: బాపనయ్య, డి.నెం. 8-62/1, వెలగదుర్రు రోడ్డు, మెర్త గ్రామం, ఉండ్రాజవరం మండలం, పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 534227. **హామీదారు: శ్రీ బలగం శ్రీనివాస్,** తండ్రి: చక్రం, డి.నెం. 7-84, మెయిన్ రోడ్డు, కుకునూరు, తాళ్లపూడి మండలం, పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 534341.	**తనఖాపెట్టిన ఆస్తి: ఆస్తి నెం. 1: శ్రీ కొనకళ్ల వెంకట సత్యనారాయణ గారి పేరున కలదు.** **బిటమ్ నెం. 1:** పశ్చిమ గోదావరి జిల్లా, ఉండ్రాజవరం మండలం, తణుకు సబ్ రిజిస్ట్రీ, మెర్త గ్రామం, ఆర్.ఎస్. నెం. 312/3సి-2 లో ఉన్న ఎకరా 0.34 1/2 సెంట్లు లేదా 1669.80 చదరపు గజాలు విస్తీర్ణం కలిగిన డి. నెం. 8-16 సమీపంలోని ఇంటి స్థలం. **హద్దులు: తూర్పు:** రాచమళ్ళ పోతురాజుగారి వెంకటరావు గారి భూమి, **పడమర:** బదే ఆర్.ఎస్. నెం. 312/3 లోని రాచమళ్ళ శ్రీనివాస్ గారి భూమి, **ఉత్తరం:** వెలగదుర్రు పుంత రోడ్డు, **దక్షిణం:** కొంతవరకు కొనకళ్ల బాపనయ్య గారి భూమి మరియు మరికొంత భాగం కింద పేర్కొన్న బిటమ్ నెం. 2 యొక్క భూమి. **బిటమ్ నెం. 2:** పశ్చిమ గోదావరి జిల్లా, ఉండ్రాజవరం మండలం, తణుకు సబ్ రిజిస్ట్రీ, మెర్త గ్రామం, ఆర్.ఎస్. నెం. 312/3సి-2 లో ఉన్న 10 సెంట్లు లేదా 484.00 చదరపు గజాలు విస్తీర్ణం కలిగిన డి.నెం. 8-16 సమీపంలోని ఇంటి స్థలం. **హద్దులు: తూర్పు:** పైన పేర్కొన్న బిటమ్ నెం. 1 భూమి కొంత వరకు మరియు రాచమళ్ళ శ్రీనివాస్ గారి భూమి కొంత వరకు, **పడమర:** బదే ఆర్.ఎస్. నెం. 312/3 లోని రాచమళ్ళ శ్రీనివాస్ గారి భూమి, **ఉత్తరం:** వెలగదుర్రు పుంత రోడ్డు, **దక్షిణం:** కరుటూరి తాతయ్య గారి అల్లుడి గారి భూమి. **ఆస్తి నెం. 2:** శ్రీ బలగం శ్రీనివాస్ గారి పేరున కలదు. పశ్చిమ గోదావరి జిల్లా, తాళ్లపూడి మండలం, తాళ్లపూడి గ్రామ పంచాయతీ, కుకునూరు గ్రామం, ఆర్.ఎస్. నెం. 21/2 లోని ఎకరా 0.40 సెంట్ల భూమిలో పడమర వైపు ఉన్న 165 చదరపు గజాలు లేదా 137.959 చదరపు మీటర్లు స్థలం. ఇందులో గ్రౌండ్ ప్లోర్ మరియు మొదటి అంతస్తులో ఏసీ షెడ్డుతో కూడిన భవనం, డోర్ నెం. 8-7-6 మరియు 8-76/1 కలదు. విద్యుత్ సర్వీస్ కనెక్షన్ మరియు అన్ని కామన్, సులభతర మరియు సేఫ్టీ హక్కులు మొదలైన వాటిని కలిగి ఉంది. **హద్దులు: తూర్పు:** పింటే గణపతి గారికి చెందిన స్థలం, **దక్షిణం:** అడ్డ సత్యనారాయణ మరియు ఇతరులకు చెందిన స్థలం, **పడమర:** అందిమెని చంద్ర మోహన్ గారికి చెందిన ఆస్తి, **ఉత్తరం:** ఆర్ & బి రోడ్డు.	13(2) నోటీసు జారీ చేసిన సమయానికి మొత్తం రూ. 90,